మెనూ ప్రకారం అమలు చేయాలి

కలెక్టర్ రాహుల్ రాజ్

వంట గదిలోని పప్పు దినుసులను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 16 : జిల్లాలోని గురుకులాలు, వసతి గృహాల్లో మెనూ పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల, కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటకు వినియోగిస్తున్న కూరగాయలను, పప్పు దినుసులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా.. అని అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలు, వసతి గృహాల్లో మెనూను సమర్థవంతంగా అమలు చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు మెరుగైన విద్యాబోధన, సరైన వసతి సదుపాలయాలను కల్పించాలన్నారు. కలెక్టర్ వెంట గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలోని సేవా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

మెదక్‌రూరల్, ఫిబ్రవరి 16 : సమగ్ర ఇంటింటి సర్వేలో నమోదు చేసుకోనివారు ప్రజాపాలన కేంద్రాల్లో సమాచారం అందజేయాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సేవా కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎంపీడీవో రఫు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పోచమ్మకు పూజలు చేసిన ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే

అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే

రామాయంపేట, ఫిబ్రవరి 16 : రామాయంపేట పట్టణ శివారులోని పోచమ్మ అమ్మవారి రెండో వార్షికోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి దర్శించుకున్నారు. వారిని ప్రముఖ సంఘ సేవకుడు మోహన్‌నాయక్ ఆహ్వానించి పూజలు చేయించారు. అనంతరం ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యేను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఇఫ్కో మాజీ డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, కంఠారెడ్డి తిరుపతి రెడ్డి, పురపాలిక మాజీ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ బాదె చంద్రం తదితరులు పాల్గొన్నారు.

పాపన్నపేట : ఆంజనేయ స్వామిని దర్శించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే

పాపన్నపేటలో..

పాపన్నపేట, ఫిబ్రవరి16: మండల కేంద్రంలోని ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయ పున:ప్రతిష్ఠాపన మహోత్సవాలకు బీఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్, ఏడుపాయల మాజీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు సుభాష్, చంద్రగౌడ్, పండరి గౌడ్, బద్రి, మల్లేశం, అంతోని భక్తులు ఉన్నారు.

ఏడుపాయల్లో దుర్గమ్మకు భక్తుల పూజలు

పూజలందుకుంటున్న వనదుర్గామాత

ఏడుపాయలలో సన్నిధిలో భక్తుల సందడి

పాపన్నపేట, ఫిబ్రవరి16 : పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గామాత సన్నిధిలో ఆదివారం పెద్ద ఎత్తున్న భక్తుల సందడి నెలకొంది. వేకువజాము నుంచే వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు భక్తులు అమ్మవారికి ఒడిబియ్యం, కుంకుమార్చనలు, తలనీలాలు సమర్పించారు. ఏడుపాయల ఈవో చంద్రశేఖర్ ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, నర్సింహులు, వర్ణాచారి, రాజు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఏడుపాయలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పాపన్నపేట ఎస్సైశ్రీనివాస్‌గౌడ్ సిబ్బందితో బందోబస్తు చేపట్టారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

రామాయంపేట పట్టణంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

రామాయంపేట, ఫిబ్రవరి 16 : రామాయంపేట పట్టణంలోని ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. 1999-2000 పదోతరగతి పూర్వ విద్యార్థులు సమావేశమై పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలతో సత్కరించారు.

పార్టీలకు అతీతంగా కలిసి రావాలి

నర్సాపూర్ మున్సిపల్ ఆవరణలో సమావేశమైన అఖిలపక్ష నాయకులు

నర్సాపూర్, ఫిబ్రవరి16 : ప్యారానగర్‌లో ఏర్పాటు చేస్తున్న డంపింగ్‌యార్డ్ రద్దుకు పార్టీలకు అతీతంగా అందరూ కలిసి రావాలని తీర్మానం చేశారు. ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో అఖిలపక్ష నాయకులు సమావేశాన్ని ఏర్పాటు చేసి డంపింగ్ యార్డ్ రద్దు కోసం తీర్మానం చేశారు. డంపింగ్‌యార్డ్ రద్దు అయ్యే వరకు దీక్షలు, సమ్మెలు, రాస్తారోకోలు, బంద్‌లు చేపడతామన్నారు. నాయకులు భిక్షపతి, శ్రీధర్‌గుప్తా, రాజేందర్, బు చ్చేశ్‌యాదవ్, రాంచందర్, యాదగిరి, సురేశ్, రమణారావు తదితరులు పాల్గొన్నారు.

కొండపూర్‌లోని సంగరాయని గుట్ట లక్ష్మీనర్సంహస్వామి కల్యాణోత్సవానికి పట్టు వస్త్రాలను తీసుకువస్తున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మాజీ సర్పంచ్ రంగయ్యగారి ప్రవీణరాజిరెడ్డి

-చేగుంట, ఫిబ్రవరి16

పెరుగుతున్న ఎండల తీవ్రత

ఆదివారం మధ్యాహ్నం బోసిపోయిన రామాయంపేట బస్టాండ్

రామాయంపేట, ఫిబ్రవరి 16 : వారం రోజులుగా ఎండల తీవ్రత పెరిగింది. ఉదయం చలి, మధ్యాహ్నం ఉక్కపోత, రాత్రిళ్లు చలి ఉంటున్నది. మధ్యాహ్నం ఎండల తీవ్రతకు జనం ఇంటి నుంచి రావడానికి ఇష్టపడడం లేదు. ఈ మాత్రం ఎండల తీవ్రతకే మధ్యాహ్నం రోడ్లు బోసిపోయి కనిపిస్తున్నాయి. రానున్న మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ఎండల తీవ్రత మరింతగా ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఆదివారం రామాయంపేట పట్టణంతో పాటు జాతీయ రహదారి, పట్టణంలోని రాజేంద్రనగర్, మహంకాళి మార్కెట్ రోడ్లు ఎండల తీవ్రతకు జన సంచారం లేక నిర్మానుష్యంగా కనిపించాయి. మధ్యాహ్నం పూట ఎండలకు బస్టాండ్, సిద్దిపేట చౌరస్తా, మెదక్ చౌరస్తాల్లో ప్రయాణికులు తక్కువగా కనించారు. ఎండల నుంచి తీవ్రతకు గొంతు ఎండిపోతుండడడంతో జనం జ్యూస్‌లు, శీతల పానియాలను ఆశ్రయిస్తున్నారు. కొబ్బరి బోండాలు తాగుతున్నారు. ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో వృద్ధులు, చిన్నారులతో పాటు అందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగాఎండల్లో తిరిగేవారు మరింత జాగ్రత్తలు పాటించాలని నిపుణులు సూచిస్తునారు.

రద్దీగా ఉండే రామాయంపేట మార్కెట్‌లోమధ్యాహ్నం పరిస్థితి

కార్యకర్తలకు అండగా ఉంటా

రామాయంపేట, ఫిబ్రవరి 16 : స్థానిక సంస్థల్లో సత్తా చాటాలని, కార్యకర్తలు ధైర్యంగా ఉండాలంటూ మాజీ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్ నుంచి సిరిసిల వెళ్తూ మార్గమధ్యలోరామాయంపేటలోని జాతీయ రహదారి పక్కన ఉన్న ఆద్యహోటల్ వద్ద కాసేపు కార్యకర్తలతో ముచ్చటించారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకూ ఎప్పు డు బీఆర్ఎస్ పార్టీ గుర్తిస్తుందన్నారు. మన పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలన్నారు. రేవంత్ సర్కార్ మరింతో కాలం ఉండదని, ఆరు గ్యారెంటీల పేరిట ప్రజలు బురిడీ కొట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేక ఏర్పడిందనారు. రుణ మాఫీ పేరిట రైతులను దగా చేశారని, రైతు భరోసా వేస్తున్నానని చెప్పి కనీసం 20 శాతం మంది రైతులకు కూ డా వేయలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్తా చాటుదామని కార్యాకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఆయన వెంట ఇఫ్కో మాజీ డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, రామాయంపేట పురపాలిక మాజీ చైర్మన్ పల్లె జితేంద్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ బాదె చంద్రం, కన్నపురం కృష్ణాగౌడ్, అసదొద్దీన్, శ్రీకాంత్‌సాగర్ తదితరులు ఉన్నారు.

మనోధైర్యాన్ని ఇచ్చిన మాజీ మంత్రి కేటీఆర్

ఇఫ్కో మాజీ డైరెక్టర్ దేవేందర్‌రెడ్డితో మచ్చటిస్తున్న మాజీ మంత్రి కేటీఆర్

రామాయంపేటలో కార్యకర్తలతో మాజీ మంత్రి కేటీఆర్

భక్తులతో కిటకిటలాడిన మెదక్ చర్చి

ప్రార్థనల్లో భక్తులు, దైవసందేశం చేస్తున్న చర్చి ప్రేసీబేటరి ఇన్‌చార్జి శాంతయ్య

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 16 : భక్తులతో మెదక్ చర్చి కిటకిటలాడింది. ఆదివారం కావడంతో సుదూర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు రావడంతో చర్చి లోపలి ప్రాంగణం కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఏసయ్య నామస్మరణలతో హోరెత్తింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు గంట గంటకు జరిగిన ప్రార్థనల్లో భక్తులు పాల్గొని ఏసయ్యకు మొక్కులు తీర్చుకున్నారు. ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులనుద్దేశించి చర్చి ప్రేసీబేటరి ఇన్‌చార్జి శాంతయ్య దైవ సందేశం చేశారు. శిలువ ప్రతి రూపమే ఏసు ప్రభువు ప్రతిరూపమని, శిలువ దేవుని ప్రేమను చూపుతుందని, త్యాగపూరితమైన ప్రేమను యేసయ్య మనకు అందిస్తున్నడన్నారు. ఆయనలో క్షమాపణ, ప్రేమ దయగుణాలు ఉన్నయని, పొగొట్టుకున్న దానిని రక్షించే మార్గాన్ని చూపుతారన్నారు. నమ్ముకున్న వారిని రక్షిస్తాడు, ప్రేమించిన వారిని ప్రేమిస్తాడన్నారు. యేసుక్రిస్తు సేవకుడిగా తన జీవిత విధానాన్ని కొనసాగించరాని, సమాజంలోని ప్రతి ఒక్కరూ ప్రభువు చూపిన మార్గంలో నడుచుకోవాలని సూచించారు. ప్రార్థనల్లో చర్చి కమిటీ సభ్యులు గంట సంపత్, సువణ్ డగ్లస్, సంశాన్ సందీప్, జాన్సన్, నోబుల్‌సన్ తదితరులు పాల్గొన్నారు.

కరాటేతో ఆత్మరక్షణ

బెల్టులు అందుకున్న విద్యార్థిని, విద్యార్థులతో నగేశ్

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 16 : కరాటే ఆత్మరక్షణతో పాటు శారీరక ధారుడ్యానికి ఎంతో దోహదం చేస్తుందని రెంజూకీ షా టోకాన్ స్పోర్ట్స్ కరాటే ఆఫ్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షుడు నగేశ్ అన్నారు. ఆదివారం రెంజూకీ షాటోకాన్ స్పోర్ట్స్ కరాటే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం మెదక్‌లోని గుల్షన్‌క్లబ్‌లో జిల్లాస్థాయి కరాటే బెల్ట్ పరీక్షలు నిర్వహించారు. ఈ పో టీల్లో జిల్లాలోని ఆయా మండలాల నుంచి వంద మందికిపైగా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. బెల్ట్ పరీక్షలో విజేతలకు బెల్టు లు ప్రదానం చేశారు. కరాటేతో శారీరకంగా మానసికంగా ధృడంగా ఉంటారన్నారు. ఒలింపిక్స్‌లో సైతం కరాటేను చేర్చారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ పోటీ ల్లో కరాటే మాస్టార్లు దినాకర్, విద్యాసాగర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకలకు తరలిరావాలి

శివ్వంపేట, ఫిబ్రవరి 16 : మండల కేంద్రమైన శివ్వంపేటలో నేడు నిర్వహించే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కేసీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణాగౌడ్ కోరారు. నేడు ఉదయం 10 గంటలకు శివ్వంపేట జ డ్పీ పాఠశాలలో మొక్కలు నాటి, కేక్ కటింగ్ చేస్తామని తెలిపారు.

చేగుంటలో..

చేగుంట,ఫిబ్రవరి16 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టిన రోజున వంద మొక్కలు నాటుతానని బీఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు బిస్కీ సాయికుమార్ తెలిపారు. చేగుంట, నార్సింగ్‌లోని ప్రభుత్వ దవాఖానలో పండ్ల పంపిణీ, మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండలాధ్యక్షుడు మైలారం బాబు, కొమండ్ల నారాయణరెడ్డి తెలిపారు.

మెదక్‌లో..

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 16 : బీఆర్ఎస్ ఆధినేత కేసీఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని సోమవారం ఉదయం 10 గంటలకు బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు పట్టణ బీఆర్ఎస్ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, కో-కన్వీనర్లు గడ్డమీది కృష్ణాగౌడ్, లింగారెడ్డి ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సగర శంఖారావానికి తరలిన నేతలు

రామాయంపేట నుంచి సగర శంఖారావానికి తరలివెళ్తున్న సగర సంఘం నాయకులు

రామాయంపేట, ఫిబ్రవరి 16 : తెలంగాణ రాష్ట్రంలోని నాగర్‌కర్నూల్‌లో జరిగే సగర సంఘం శంఖారావానికి సగరులు జిల్లా నుంచి పెద్ద ఎత్తున తరలివెళ్తునట్లు సగర సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్కు నగేశ్ సగర పేర్కొన్నారు. ఆదివారం జిల్లా వ్యాప్తంగా సగరులం తమ హక్కుల సాధన కోసం వెళ్తున్నట్లు తెలిపారు. రామాయంపేట నుంచి పెద్ద ఎత్తున వెళ్తున్నామని తెలిపారు. శంఖారావంతోనే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం అవుతామని తెలిపారు.

తుది జాబితా విడుదల

రామాయంపేట, ఫిబ్రవరి 16 : స్థానిక సంస్థల తుది జాబితాను రామాయంపేట ఎంపీడీవో షాజులుద్దీన్ విడుదల చేశారు. ఆదివారం రామాయంపేట మండలంలోని వివిధ గ్రామాల్లో తమ సిబ్బందితో గ్రామ పంచాయతీలకు నోటీసు జాబితాను అతికించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ రామాయంపేట మండలంలో 1 జడ్పీటీసీ స్థానంతో బాటు 7 ఎంపీటీసీ స్థానాలకు త్వరలోనే ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. మండల వ్యాప్తంగా 40 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం ఓట్లు 19705 ఉన్నాయని అందులో పురుషుల ఓట్లు 9350 కాగా మహిళలవి 10355 ఓట్లు ఉన్నట్లు వెల్లడించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

రమాయంపేట, ఫిబ్రవరి 16 : రోడ్డు ప్రమాదంలో ఓ పాదచారికి తీవ్రగాయాలైన సంఘటన రామాయంపేట పట్టణంలోని మల్లన్న కమాన్ వద్ద చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. పట్టణానికి చెందిన కాస నవీన్ (28)ఎప్పటిలాగే కూలీ పనులు ముగించుకొని రాత్రి రోడ్డుపై నడుచుకుంటూ వస్తున్నాడు.. వెనుక నుంచి వస్తున్న బైక్ అదుపు తప్పి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలై వెంటనే రామాయంపేట ప్రభుత్వ దవాఖానలో చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వెంటనే సిద్దిపేటలోని ప్రభుత్వ దవాఖానలో చేర్పించి, చికిత్స అందించారు. ఆదివారం తెల్లవారుజామున పరిస్థితి విషమించి మృతి చెందినట్లు రామాయంపేట ఎస్సై బాలరాజు తెలిపారు. కుటంబీకుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

జల్సాలకు అలవాటు పడి పరిశ్రమలో చోరీ

శివ్వంపేట, ఫిబ్రవరి 16 : జల్సాలకు అలవాటు పడి ఓ పరిశ్రమలో చోరీకి పాల్పడిన నలుగురు దుండగులను అరెస్టు చేసినట్టు ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 15వ తేదీ రాత్రి పెద్దగొట్టిముక్ల శివారులోని భవ్యాస్‌ఫార్మ పరిశ్రమలో పరిశ్రమ వెనక గేటు నుంచి నలుగురు గుర్తుతెలియని దుండగులు ప్రవేశించి దాదాపు వంద కిలోల స్క్రాబ్ సామగ్రి, 30 మీటర్ల కేబుల్ వైర్లను చోరీకి పాల్పడ్డారు. పరిశ్రమ ప్రతినిధి కిరణ్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. దర్యాప్తులో భాగంగా గుమ్మడిదల గ్రామానికి చెందిన వెంకటేశ్, ఆంజనేయులు, బ్రహ్మచారి, ధర్మేందర్‌లను అదుపులోకి తీసుకున్నామని, నిందితుల నుంచి స్క్రాబ్ సామగ్రి రికవరీ చేశామని ఎస్సై వెల్లడించారు.

మొక్కలు నాటిన నవ దంపతులు

మొక్కలను నాటుతున్న నవ వధూవరులు

సిద్దిపేట టౌన్, ఫిబ్రవరి 16 : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత.. పుట్టిన రోజున, పెండ్లి రోజున మొక్కలు నాటాలను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తరుచూ సూచిస్తారు. ఆయన మాటాలను స్ఫూర్తిగా తీసుకున్న నవ దంపతులు దండే నిఖిల,విపిన్ చంద్ర సామాజిక బాధ్యతగా మొక్కలను నాటి ఆదర్శంగా నిలిచారు. సిద్దిపేట 42 వార్డుకు చెందిన దండే లావణ్య, ప్రభుదాస్‌ల కూతురు వివాహం సిద్దిపేటలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ కాటం శోభ రఘురాం ఆధ్వర్యంలో నవ వధూవరులతో రెండు మొక్కలను నాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు అందరూ మొక్కలను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు.

రైతులకు అందని బోనస్

ఇంకా రైతుల ఖాతాల్లో జమకాని డబ్బులు

చిలిపిచెడ్, ఫిబ్రవరి 16 : చిలిపిచెడ్ మండలంలోని ఒక్కటే పీఏసీఎస్ కేంద్రం ఉంది. ఈ కేంద్రంలో సన్నరకం అమ్మిన ధాన్యం 50 మంది రైతులకు రెండు నెలలు గడుస్తున్నా బోనస్ డబ్బులు రావడం లేదు. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం బోనస్ డబ్బులు వెంటనే వేయాలని రైతులు డిమాండ్ చేశారు. అధికారులు ఈ విషయంలో చర్యలు తీసుకోవాలన్నారు.

బోనస్ ఇస్తమంటేనే సన్నరకం వేసినం..

సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500బోనస్ ఇస్తమని కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తేనే సన్నరకం వేసినం. సోమక్కపేట పీఏసీఎస్ కొనుగోలు కేంద్రంలో ధాన్యం అమ్మి దాదాపు రెండు నెలలు దాటింది. ఇప్పటి వరకు బోనస్ అందలేదు. నాకు ఉన్న పొలం కాకుండా కౌలుకు మొత్తం ఆరు ఎకరాలు తీసుకున్నా. సన్నరకం సాగు చేసిన 350 బస్తాలు 140 క్వింటాళ్ల వరకు కేంద్రంలో అమ్ముకున్నా రూ.70 వేల బోనస్ రావాల్సింది. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బోనస్ డబ్బులు ఇస్తే పెట్టుబడికైనా అందుతాయి.

- దేవేందర్‌రెడ్డి,రైతు, చండూర్

బోనస్ కోసం ఎదురుచూస్తున్నం..

సీఎం రేవంత్‌రెడ్డి సన్న వడ్లకు బోనస్ ఇస్తమంటే సంతోషపడ్డాం. సీఎం హామీతో దొడ్డు వడ్లకు బదులు సన్నాలు పెట్టినా. దొడ్డు వడ్ల కంటే సన్నాల దిగుబడి పది క్వింటాళ్లు తక్కువ వచ్చింది. సీఎం చెప్పిన బోనస్ మాత్రం ఇప్పటికీ రాలేదు. 280 బస్తాలు ,115 క్వింటాళ్ల సన్నాలు అమ్మినా. నాకు ప్రభుత్వం నుంచి రూ.57,500 వరకు బోనస్ రావాలే. రైతులకు ఇస్తమన్న బోనస్ ముచ్చటను ప్రభుత్వం మరచిపోయినట్లుంది. బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలి.

- వెంకట్‌రెడ్డి, రైతు. చండూర్ గ్రామం

చిలిపిచెడ్ మండలానికి ఏడుగురు ఉపాధ్యాయుల నియామకం

చిలిపిచెడ్, ఫిబ్రవరి 16 : చిలిపిచెడ్ మండలానికి నూతనంగా ఏడుగురు ఉపాధ్యాయులను నియమించినట్లు ఎంఈవో విఠల్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని చిట్కుల్ తండా కు ఇద్దరు, గౌతాపూర్, చండూర్, సోమక్కపేట, చిలిపిచెడ్, అజ్జమర్రి ప్రాథమిక పాఠశాలలకు ఏడుగురు ఉపాధ్యాయులను జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు నియమించినట్లు మండల ఎంఈవో విఠల్ పేర్కొన్నారు.

సోమక్కపేట పీఏసీఎస్‌లో నూతన సభ్యత్వాలు

చిలిపిచెడ్, ఫిబ్రవరి 16 : మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన రైతులు సోమక్కపేట పీఏసీఎస్ కేంద్రంలో నూతన సభ్యత్వాలు కోసం నేటి నుంచి ఈ నెల 22 తేదీ వరకు నమోదు చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ ధర్మారెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన వారు పీఏసీఎస్‌లో క్రాప్ లోన్ తీసుకున్నవారు కాకుండా మిగతా రైతులు ఉంటే నూతన సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. నూతన సభ్యత్వం తీసుకోవాలనుకున్న రైతులు తమ ఆధార్ కార్డు, పట్టా పాసు పుస్తకం, బ్యాంక్ పాసు పుస్తకం(ఏదైనా బ్యాంక్),రెండు పాస్ ఫొటోలు, రూ.1030తో సభ్యత్వాలు తీసుకోవాలని చైర్మన్ ధర్మారెడ్డి, సీఈవో పోచయ్య తెలిపారు.

శుభాకాంక్షలు

రామాయంపేట, ఫిబ్రవరి 16 : మున్సిపల్ మాజీ చైర్మన్ దంపతుల పెండ్లి రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం రామాయంపేటలోని వారి గృహంలో జరిగిన వేడుకల్లో కార్యకర్తలు పల్లె జితేందర్ గౌడ్-సౌమ్యలకు పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా బోనాలు

పోచమ్మకు బోనాలు సమర్పించేందుకు వెళ్తున్న మహిళా భక్తులు

నిజాంపేట, ఫిబ్రవరి16 : నిజాంపేటలో మాల కులస్తులు స్థానికంగా ఉన్న పోచమ్మ అమ్మవారికి ఆదివారం బోనాలు సమర్పించారు.

శీలాంపల్లిలో..

చిలిపిచెడ్, ఫిబ్రవరి 16 : మండలంలోని శీలాంపల్లిలో గౌడ్ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మతల్లి వార్షికోత్సవాలు నిర్వహించారు. ఆదివారం గౌడ్ సంఘం సభ్యులు బోనాల ఊరేంగిపు నిర్వహిస్తూ ఎల్లమ్మతల్లి బోనాలు సమర్పించారు.

శీలాంపల్లిలో బోనాల ఊరేంగిపు నిర్వహిస్తున్న గౌడ్ సంఘం సభ్యులు

గౌడ సంఘం ఆధ్వర్యంలో..

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 16 : పోతరాజులు విన్యాసాలు.. యువకుల కేరింతలు.. మహిళల పూనకాలతో మెదక్‌లో పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నల్లపోచమ్మ బోనాలు వైభవంగా తీశారు. భక్తులు నల్లపోచమ్మకు నైవేద్యాలు సమర్పించుకున్నారు. ఉత్సవాల్లో పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు మంగ రమేశ్ గౌడ్, రేణుకాంబ ఆల య కమిటీ చైర్మన్ విద్యాధర్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 16 : బాధిత కుటుంబానికి ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మండల పరిధిలోని చందాపూర్ గ్రామానికి చెందిన తుడుము రాజు మృతిచెందగా, బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సౌజన్యంతో రూ. 5 వేలు బీఆర్ఎస్ నాయకులు, బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పడాల రమాదేవి. శ్రీనివాస్, వైస్ చైర్మన్ కృష్ణాగౌడ్, నాయకులు పెంటయ్య, సిద్ధిరాములు, సుమన్, నాని, దాసు తదితరులు ఉన్నారు.

వ్యక్తి అదృశ్యం

ధనావత్ రాంచందర్ (ఫైల్)

శివ్వంపేట, ఫిబ్రవరి 16 : వ్యక్తి అదృశ్యమైన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకా రం.. మండలంలోని తాళ్లపల్లితండాకు చెందిన ధనావత్ రాంచందర్ (37) కూలీ. ఈ నెల 11న సాయంత్రం ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబీకులు